## చిగురించిన చిత్రం



పంపినవారు

ఇ.నందకిషోర్

## పూరించండి

పిల్లలూ! దిగువ మూడు అక్షరాల పదాలన్నీ మధ్యలో 'ర' గలవి వున్నాయి. కొంచెం కష్టమైనా సరే ఆధారాల సహాయంతో పూరించడానికి ప్రయత్నించండి.

1. – ర – = అల
2. – ర – = మీరు ప్రస్తుతం చేస్తున్న పని ఇదే
3. – ర – = చుక్క తొక్క
4. – ర – = దాటుట
5. – ర – = మార్తాండుడు, రవి
6. – ర – = పక్షము, వైపు
7. – ర – = ప్రయాణమగు
8. – ర – = విధము, రీతి
9. – ర – = ఇంటి వెనుక ఉంటుంది
10. – ర – = లభించు, ప్రాప్తించు
11. – ర – = ధాత్రి, భూమి
12. – ర – = దీనికి శిక్ష ఉంటుంది
13. – ర – = పిల్లనగ్రోవి
14. – ర – = నిలకడ కలిగినది

– టి.విజయచందర్,

## పళ్ళు

"తా తయ్యా తాతయ్యా..." అరుస్తూ తాతయ్య దగ్గరకు వచ్చాడు చింటూ.

"ఏంట్రా, ఏమైంది?" అడిగాడు తాతయ్య.

"నీకు పళ్ళున్నాయా?"

"లేవురా..." సమాధానం చెప్పాడు తాతయ్య.

"నిజమేనా, ఏదీ ఒసారి నోరు తెరువు"

"ఆ... చూశావా?"

"నిజంగానే లేవులే. ఇవిగో ఈ బఠాణీలు నీ దగ్గర దాచిపెట్టు" అంటూ చింటూ బఠాణీల పొట్లం ఇచ్చాడు.

"నా దగ్గరెందుకురా" అడిగాడు తాతయ్య.

"అమ్మ దగ్గర పెడితే తినేస్తుంది" అంటూ తుర్రుమన్నాడు చింటూ.

– పి.పావని, కరీంనగర్

## వయసు ఎంత?

రాము ప్రస్తుత వయసు మూడు సంవత్సరాలు. రెండు సంవత్సరాలకు ముందు రాము అక్క అతని కంటే అయిదు సంవత్సరాలు పెద్దది. ప్రస్తుతం రాము అక్క వయసు ఎంత?

## పొడుపు కథ

1. చెయ్యని కుండ. పొయ్యని నీరు. తెల్లని సున్నం. పెట్టని పిలక – నేనెవరిని?

2. పదములు ఆరు కలవు తుమ్మెద కాదు. తొండముండును కానీ దోమకాదు. రెక్కలుండును కానీ పక్షికాదు. – ఏమిటది?

3. ఆకాశాన తిరుగుతాను పక్షిని కాదు. పెద్ద మోతతో పయనిస్తాను మేఘాన్ని కాదు. కోరితే దేశదేశాలు తిప్పుతాను – నేనెవరిని?

## చాణక్య నీతి సూత్రాలు

* చెడు మాటలతో స్నేహం, దుష్ట రాజులతో రాజ్యం, చెడు పనులతో కీర్తి నశిస్తాయి.

* మంచిమాటలు వినని వారికి చేటు తప్పదు.





# తెలుసుకుందాం... (వార్త ఆదివారం)

## కనుక్కోండి చూద్దాం

బాలలూ! కింద ఇచ్చిన ఆంగ్ల పదాల్లోని ప్రతి పదంలో మరొక ఆంగ్ల పదం దాగి వుంది. వాటిని కనుక్కోండి చూద్దాం.

1. Speed లోని లోతు
2. Stadium లోని బురద
3. Court లోని ప్రయాణం
4. Parrot లోని బోను
5. Masterలోని కాడ, కాండము
6. Tremble కరుగు
7. Thousand లోని ఇసుక
8. Trust లోని తుప్పు

సేకరణ: శ్రీకర్, ఆదోని

## జవాబులు

కనుక్కోండి చూద్దాం

1. Deep 2.Mud 3.Tour
4.Trap 5.Stem 6.Melt 7.Sand
8.Rust

వయసు ఎంత?

8 సంవత్సరాలు

పొడుపుకథ

1.కొబ్బరికాయ
2.ఈగ
3. విమానం

పూరించండి

1.కెరటం 2. పురాణం 3. తారక 4. తరణం 5.తరణి 6.తరపు 7.తరలు 8.తరహా 9.పెరడు 10.దొరకు 11.ధరణి 1. నేరము 13. మురళి 14.స్థిరము

## హలో ఫ్రెండ్...

చిన్నారుల ప్రశ్నలకు

వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్, రాజ్యసభ సభ్యులు

### గిరీష్ అంకుల్ సమాధానాలు

కె.రామకృష్ణ, పెడన, కృష్ణాజిల్లా

ప్రశ్న: సార్ నమస్తే! నేను ఇంటర్ చదివాను. కానీ రెండుసార్లు పరీక్ష రాసినా ఫిజిక్స్‌లో ఫెయిలయ్యాను. నాకు ఆ సబ్జెక్ట్ పాసవుతానన్న నమ్మకం పోయింది. కానీ డిగ్రీ చదవాలని నాకెంతో కోరిక. ఈ జన్మకు నాకు ఆ అవకాశం లేదేమో అనిపిస్తోంది.

జవాబు: రామూ! నీకు పద్దెనిమిది సంవత్సరాలు నిండి వుంటే, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లేదా మీ సమీపంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా నేరుగా బి.ఎ లేదా బి.కాం చేయవచ్చు. ఏదైనా ఆసక్తి, కృషి, పట్టుదల ఉంటేనే సాధించగలవు. ఇంటర్ పూర్తి చేయనిదే బి.ఎస్.సి మాత్రం చేయటం కుదరదు. అందుకని నేను ఎలాగైనా పాసవ్వాలి అనే పట్టుదలతో చదువు. తప్పకుండా పాసవుతావు.

విద్యావతి, కాకినాడ

ప్రశ్న: డియర్ సార్ నమస్తే! నేను ఇంటర్ (ఎంపిసి) 80 శాతం మార్కులతో పాసయ్యాను. నాకు ఏరోనాటిక్స్‌లో చేరాలని కోరిక. కానీ నేను కొంచెం పొట్టిగా వుంటాను. అందరూ నిన్ను ఏరోనాటిక్స్‌లో సెలెక్ట్ చేసుకోరని అంటున్నారు. పొడవుతో సంబంధంలేని పోస్టులేమైనా వుంటాయా?

జవాబు: ఏరోనాటిక్స్‌లో కొన్ని ఉద్యోగాలకు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు అవసరం అవుతాయి. అలాకాకుండా సంస్థ పాలనా విభాగానికి చెందిన ఉద్యోగాలకయితే విద్యార్హతే ప్రధానం. ఈ రంగానికి చెందిన ఉద్యోగాల వివరాలు ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో వస్తుంటాయి. అవి చూసి ఏది నీ అర్హతలకు సరిపోతుందో నిర్ణయించుకో.

సురేష్‌కృష్ణ, ఆదిలాబాద్

ప్రశ్న: డియర్ గిరీష్‌సంఘీ అంకుల్‌గారికి నమస్కారాలు. నేను తొమ్మిదవ తరగతి చదువుతున్నాను. నాకు సోషల్ సబ్జెక్ట్ ఇష్టం. చిన్నప్పటి నుంచి నాకు లాయర్ కావాలనే కోరిక వుంది. అది పెద్దఅవుతున్న కొద్దీ నాతోపాటు పెరుగుతూ వస్తోంది. నేను ఇంటర్‌లో ఏ గ్రూపు తీసుకోవాలో, ఏం చేయాలో దయచేసి చెప్పండి.

జవాబు: లాయర్ కావాలంటే నువ్వు టెన్త్ నుంచి మంచి మార్కులతో పాసయ్యాక, ఇంటర్‌లో నీకు ఆసక్తి వున్న ఏ గ్రూప్ అయినా తీసుకోవచ్చు. డిగ్రీలో కనీసం 40 శాతం మార్కులు సాధించాలి. ఆ తర్వాత లాసెట్ రాసి, మంచి ర్యాంక్ సంపాదించుకుంటే కౌన్సెలింగ్ ద్వారా మంచి కాలేజీలో సీటు వస్తుంది.

